# మహా జాతర

మన జాతర - మన మేడారం

నమస్తే తెలంగాణ

శనివారం 24 ఫిబ్రవరి 2024 వరంగల్




దర్శనం కోసం క్యూలైన్‌లో ఉన్న భక్తులు

ప్రత్యేక అనుబంధం - IV





తల్లుల దర్శనం కోసం తనువంతా కనులు చేసుకొని ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు మేడారం వనంలో విడిది చేసి.. జంపన్న ఒడిలో ఓలలాడి, అమ్మల ధ్యాసలో లీనమై.. 'మహా జాతర'లో మధురానుభూతులను మూటగట్టుకొని .. మదినిండా మేడారాన్ని నింపుకొని తిరుగుపయనమయ్యారు. తరతరాల ఆచారాలను కొనసాగిస్తున్న ఆదివాసీలు.. సమ్మక్క-సారలమ్మను నమ్మి కొలుస్తున్న ఆదివాసీయేతరులు పిల్లా పాపలతో మేడారం బాట పట్టి.. వనదేవతలకు మనసారా మొక్కులు ముట్టజెప్పి.. ఇక్కడి చెట్టూపుట్టతో మమేకమై అణువణువులో అమ్మవార్లను చూసుకుంటూ తన్మయత్వంతో పులకించిపోయారు. ఇష్టదైవాలను కానుకలతో ప్రసన్నం చేసుకొని సకుటుంబ సపరివార సమేతంగా వంటావార్పులు చేసి, విందారగించి.. ఆటలాడి.. పాటలుపాడి.. ఎన్నో ఆనందాలను ఎదనిండా నింపుకొని మళ్లొచ్చే జాతరకు వస్తామంటు ఇంటిబాట పట్టారు. నేడు తల్లి సమ్మక్క- బిడ్డ సారక్క వనాలకు చేరనుండగా తిరుగువారం వరకు మరికొందరు తరలివచ్చి మేడారం ఇప్పుడే బెంగపెట్టుకోకుండా మైమరపిస్తారు.

# మదినిండా.. మేడారమే..

అడవి విడిదిలో ఆటలాడి..
జంపన్న ఒడిలో ఓలలాడి..
చెట్టూపుట్టతో మమేకమై..
వనదేవతల ధ్యాసలో లీనమై..

- మనసారా మొక్కులు అప్పజెప్పి..
- ఎదనిండా తల్లులను నింపుకొని..
- మధురస్మృతులను మూటగట్టుకొని భక్తుల తిరుగుపయనం

నేడు అమ్మవార్ల వనప్రవేశం



తల్లుల సేవ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్



తల్లుల దర్శనం కోసం గద్దెపైకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు సీతక్క, సురేఖ, తదితరులు

